# శాసనాలు.. నాటి పాలనకు తార్కాణాలు

శాతవాహనుల తదనంతరం 9వ శతాబ్దం ప్రారంభంలో రాష్ట్రకూటుల సేనానులుగా తమ రాజకీయ జీవితాన్ని మొదలు పెట్టిన కాకతీయులు చిన్నాభిన్నమైన తెలుగు జాతిని ఏకంచేసి దాదాపు 3 శతాబ్దాలపాటు పాలించారు. తెలంగాణ చరిత్రలోనేగాక యావత్ భారత చరిత్రలోనే కాకతీయులు గణనీయమైన పాత్రను పోషించారు. ఏకచ్ఛత్రాధిపత్యంగా తెలంగాణను పాలించిన ఘనత కాకతీయులకు మాత్రమే దక్కుతుంది. పరమత సహనం పాటించి మతాతీత పాలనను అందించిన కాకతీయుల కాలంలో సాహిత్య, సంగీత, నృత్య శిల్పాది కళలు విలసిల్లి తెలంగాణ ఖ్యాతి నలుదిక్కులా ప్రసరించింది.



గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

- కాకతీయుల చరిత్ర తెలుసుకోవడానికి ప్రధాన ఆధారాలు 1) శాసన ఆధారాలు, 2) సాహిత్య ఆధారాలు
- కాకతీయుల కాలంలో జారీ చేసిన శాసనాలు ఎక్కువ భాగం సంస్కృతంలోను, తక్కువ భాగం తెలుగులోను ఉన్నాయి.

### ముఖ్య శాసనాలు

1) మాగల్లు శాసనం
2) అనుమకొండ శాసనం
3) బయ్యారం చెరువు శాసనం
4) కాజీపేట శాసనం
5) కాజీపేట దుర్గ శాసనం
6) శనిగరం శాసనం
7) మోటుపల్లి అభయ శాసనం
8) జన్నిగదేవుని దుర్గ శాసనం
9) మల్కాపురం శాసనం
10) చందుపట్ల శాసనం
11) బీదర్‌కోట శాసనం
12) తేరాల శాసనం
13) సలకలవీడు శాసనం
14) విలాస తామ్ర శాసనం
15) కలువచేరు శాసనం

**మాగల్లు శాసనం**
- కాకతీయులకు సంబంధించి అత్యంత ప్రాచీన ఆధారం
- క్రీ.శ. 956కు చెందినది
- జారీ చేసినది –దానార్ణవుడు
- తొలి కాకతీయులు రాష్ట్రకూటులకు సామంతులు
- రాష్ట్ర కూట 3వ కృష్ణుడి సేనాని అయిన కాకర్త్య గుండ్యన తూర్పు చాళుక్యరాజైన దానార్ణవుడికి సాయంగా వెళ్లి 2వ అమ్మరాజును తొలగించి వేంగిని ఆక్రమించడానికి సాయపడ్డాడు.
- దానార్ణవుడు తనకు సాయం చేసిన కాకర్త్య గుండ్యనను సత్కరించి అతని కోరిక మేరకు దొమ్మన శర్మ అనే బ్రాహ్మణుడికి మాగల్లు గ్రామాన్ని దానం చేసి మాగల్లు శాసనాన్ని వేయించారు.
- మొదటిసారిగా కాకతీయుల గురించి ప్రస్తావించిన శాసనం.
- ఈ శాసనం నలుగురు కాకతీయ వంశ సభ్యులను గురించి ప్రస్తావించింది. వారిలో చివరి వ్యక్తి కాకర్త్య గుండ్యన

**శనిగరం శాసనం**
- సామంతులుగా కాకతీయుల చివరి శాసనం. క్రీ.శ.1149 కాలం నాటిది
- జారీ చేసినది రెండో ప్రోలరాజు .
- 2వ ప్రోలరాజు కుమారుడు రుద్రదేవుడు కాకతి సామ్రాజ్య నిజ వ్యవస్థాపకుడు

**అనుమకొండ శాసనం**
- ఈ శాసనాన్ని జారీచేసింది – రుద్రదేవుడు
- దీన్ని కీ.శ.1163లో రుద్రదేవుడు వేయించాడు.
- రుద్రదేవుడి విజయాలను, రుద్రదేవుడి సైనిక విజయాలను తెలుపుతుంది.

- ఈ శాసనం కాకతీయులు స్వతంత్రులైనట్లు తెలియజేస్తుంది.

**బయ్యారం చెరువు శాసనం**
- కాకతీయులకు సంబంధించి 2వ ముఖ్య ఆధారం.
- గణపతి దేవుడి చెల్లె మైలాంబ జారీ చేసినది.
- క్రీ.శ. 1250 కాలానికి చెందినది.
- కాకతీయుల వంశ వృక్షం గురించి తెలుపుతుంది.
- ఈ శాసనం పేర్కొన్న వంశ వృక్షంలో ఆద్యుడైన వెన్నభూపతి వంశస్థులే కాకతీయులయ్యారని పేర్కొన్నది.
- ఈ శాసనం కాకతీయులను శూద్ర వంశానికి చెందిన దుర్జయులుగా పేర్కొన్నది.

**కాజీపేట శాసనం**
- జారీ చేసినది మొదటి బేతరాజు
- కాకతీయుల తొలి చరిత్రను తెలుపుతుంది.
- ఈ శాసనం ప్రకారం కాకతీయ రాజుల్లో ప్రథముడు మొదటి బేతరాజు.
- ఈ శాసనం మొదటి బేతరాజు విజయాలను తెలుపుతుంది.

**కాజీపేట దుర్గ శాసనం**
- జారీచేసినది దుర్గరాజు
- మొదటి ప్రోలరాజు విజయాలను తెలుపుతుంది.

**మోటుపల్లి అభయ శాసనం**
- జారీచేసింది గణపతి దేవుడు.
- కాకతీయుల కాలం నాటి వర్తక వ్యాపారాల గురించి తెలుపుతుంది.
- ఈ శాసనం మోటుపల్లి వర్తక వ్యాపారాలను గురించి తెలుపుతుంది.
- రుద్రమదేవి పాలనా కాలంలో మార్కోపోలో మోటుపల్లిని దర్శించాడు.

**జన్నిగదేవుని దుర్గ శాసనం**
- ఈ శాసనాన్ని రుద్రమదేవి సేనాని కాయస్థ జన్నిగదేవుడు వేయించాడు.
- ఈ శాసనం రుద్రమదేవి పట్టాభిషేకాన్ని తెలియజేస్తుంది.

**మల్కాపురం శాసనం**
- జారీచేసింది – రుద్రమదేవి
- గోళకీ మఠానికి చెందిన శైవ గురువుల గురించి వివరాలను అందిస్తుంది.
- రాజగురువు విశ్వేశ్వర శంభు నిర్మించిన శుద్ధ శైవమతాన్ని గురించిన వివరాలను పేర్కొన్నది
- మెటర్నిటీ/ ప్రసూతి వైద్యశాలలను ప్రస్తావించినది.
- దేవాలయ నిర్వహణను గురించి తెలుపుతుంది.

**చందుపట్ల శాసనం**
- జారీచేసినది రుద్రమదేవి బంటు పువ్వులముమ్మడి
- రాణి రుద్రమదేవి హత్య విషయాలను తెలియజేస్తుంది. రుద్రమదేవి అంబదేవుని తిరుగుబాటును అణచివేసే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిందని, ఆమెకు పుణ్యం కలగాలని స్థానిక సోమనాథుని గుడికి పువ్వులముమ్మడి భూదానం చేసినట్లు తెలుపుతుంది.

**త్రిపురాంతక శాసనం**
- ఈ శాసనాన్ని అంబదేవుడు 1291లో జారీ చేశారు. అంబదేవుడి విజయాలను వివరిస్తుంది .

**బీదర్ కోట శాసనం**
- జారీ చేసినది రేచర్ల ప్రసాదిత్యుడు
- రుద్రమదేవి సింహాసనం అధిష్టించడానికి సహకరించిన ఆమె సేనానియే రేచర్ల ప్రసాదిత్యుడు. ఈ శాసనం రాణి రుద్రమదేవిని రాయగజకేసరి అని పేర్కొన్నది.

**తేరాల శాసనం**
- జారీ చేసినది ప్రతాపరుద్రుడు. ఈ శాసనం రాయగజకేసరి ముద్ర ఉన్న నాణేలను ప్రతాప రుద్రుడు ముద్రించినట్లు తెలుపుతుంది.

**సలకలవీడు శాసనం**
- ప్రతాపరుద్రుడు 1317లో జారీచేశాడు
- పాండ్యుల మీద తన విజయానికి గుర్తుగా శ్రీరంగనాథ దేవస్వామికి సలకలవీడు గ్రామాన్ని దానం చేసినట్లు తెలుపుతుంది.
- ఈ శాసనంలో అనేక రకాల పన్నులను గురించి పేర్కొన్నారు.

**మట్టెవాడ శాసనం**
- జారీ చేసినది గణపతిదేవుడు
- ఈ శాసనం భిన్న వాణిజ్య వస్తువులపై విధించే సుంకాలను పేర్కొన్నది.

**విలాస తామ్ర శాసనం**
- జారీ చేసినది – ప్రోలయ నాయకుడు
- కాకతీయుల కాలంనాటి మహమ్మదీయ దండయాత్రలను వర్ణిస్తుంది.
- కాకతీయుల పతనాన్ని తెలుపుతుంది.
- కాకతీయుల్లో చివరి వాడైన ప్రతాపరుద్రుడు నర్మదా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుపుతుంది.

**కలువచేరు శాసనం**
- 1423లో దీన్ని అనితల్లి జారీ చేసింది.
- వరంగల్‌పై తురుష్కులు 8 సార్లు దండయాత్ర చేశారని తెలుపుతుంది.
- ఈ శాసనం కాకతీయులు ముస్లింల చేతిలో పరాజయం పొంది అంతరించారని పేర్కొంది.
- ఈ శాసనం ప్రోలయ వేమారెడ్డిని పంటవంశోద్భవుడు అని పేర్కొంది.

### సాహిత్య ఆధారాలు

1) ప్రతాపరుద్ర యశోభూషణం
2) క్రీడాభిరామం
3) పండితారాధ్య చరిత్ర
4) నీతిసారం
5) శివయోగసారం
6) నీతి శాస్త్ర ముక్తావళి
7) నృత్యరత్నావళి
8) ప్రతాపచరిత్ర
9) సిద్ధేశ్వర చరిత్ర
10) పల్నాటి వీర చరిత్ర
11) వెలుగోటి వారి వంశావళి
12) ఫతూహ్ –ఉస్–కర్మాయిని
13) ఫతూహ్–ఉస్– సలాటిన్

**ప్రతాపరుద్ర యశోభూషణం**
- విద్యానాథుడు సంస్కృత భాషలో రాసిన అలంకార శాస్త్ర గ్రంథం.
- దీనికి మరోపేరు ప్రతాప రుద్రీయం
- విద్యానాథుడు ప్రతాపరుద్రుడి ఆస్థాన కవి.
- శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామాల్లోని శివలింగాల వల్ల ఆంధ్రదేశానికి త్రిలింగదేశమని పేరు వచ్చిందని విద్యానాథుడు తన ప్రతాపరుద్రీయం అనే గ్రంథంలో వర్ణించాడు.
- ఈ గ్రంథం ద్వారా కాకతీయుల రాజ చిహ్నం, వారి జాతి, రుద్రమదేవితో గణపతిదేవుడు, ప్రతాపరుద్రుల సంబంధం తెలుస్తుంది.
- కాకతీయుల కేంద్ర ప్రభుత్వ స్వభావం, సైనిక వ్యవస్థ గురించి వివరాలను పేర్కొంది.
- గణపతి దేవుడి తర్వాత రాణిగా సింహాసనాన్ని అధిష్ఠించిన రుద్రమదేవి రుద్రదేవ మహారాజు అనే పురుష నామం ధరించడాన్ని తెలియజేస్తుంది.
- కాకతి అనే దేవతను పూజించడం వల్ల వీరు కాకతీయులైనట్లు ఈ గ్రంథం పేర్కొన్నది.

**క్రీడాభిరామం**
- దీన్ని వినుకొండ వల్లభరాయుడు రచించాడు.
- సంస్కృతంలోని త్రిపురాంతకుని ప్రేమాభిరామం ఆధారంగా రచించారు.
- ఇది ఒక వీధి నాటకం.
- వరంగల్ పట్టణాన్ని, ప్రజల జీవన విధానాన్ని వర్ణిస్తుంది.
- కాకతీయుల కాలంనాటి నగర జీవితం, సామాజిక, ఆర్థిక, మత పరిస్థితులను వివరిస్తుంది.
- 'అష్టాదశ ప్రజ' అని 18 కుల సంఘాలను పేర్కొన్నది.

- కాకతీయుల కాలంలో మాచలదేవి చిత్రలేఖనంలో ప్రసిద్ధి చెందిన స్త్రీ అని, ఆమె చిత్రశాలను నిర్మించినట్లు తెలుపుతుంది.

**పండితారాధ్య చరిత్ర**
- పాల్కురికి సోమనాథుడు తెలుగు భాషలో రాసిన ద్విపద గ్రంథం ఇది.
- శైవ గురువు అయిన పండితారాధ్యుడి జీవిత చరిత్ర.
- ఈ గ్రంథం ద్వారా కాకతీయుల కాలంనాటి శైవమత వ్యాప్తి, నాటి మత పరిస్థితులను తెలుసుకోవచ్చు.

**శివయోగసారం**
- దీన్ని కొలను గణపతి దేవుడు రచించాడు.
- గణపతి దేవుడి కాలం నుంచి కాకతీయుల కొలువులో ఉన్న ఇందులూరి నాయకుల చరిత్ర.

**నీతిసారం**
- రుద్రదేవుడు రాజనీతిపై రాసిన సంస్కృత గ్రంథం.
- కాకతీయుల కాలంనాటి రాజనీతి సుంకాలు, విదేశీ వర్తకుల పట్ల ఉదారత, వాణిజ్యంలో మౌలిక అంశాలతోపాటు ఆనాటి ఆర్థిక పరిస్థితులను ఈ గ్రంథం తెలియజేస్తుంది.

**నీతి శాస్త్ర ముక్తావళి**
- బద్దెన నీతిశాస్త్రంపై రచించిన తెలుగు గ్రంథం.
- ఈ గ్రంథం రాజనీతిని, రాజధర్మ స్వరూపాన్ని వివరిస్తుంది.

**నృత్య రత్నావళి**
- జాయపసేనాని రచించిన నృత్యశాస్త్ర లక్షణ గ్రంథం.
- ఇది కాకతీయుల కాలంనాటి భిన్న నృత్య, నాట్య శైలిల గురించి తెలుపుతుంది.
- ఈ గ్రంథం ద్వారానే కాకతీయుల కాలంలో ప్రసిద్ధి చెందిన పేరిణీ నృత్యం గురించి తెలుస్తుంది

**ప్రతాప చరిత్ర**
- దీన్ని ఏకామ్రనాథుడు రచించాడు.
- అష్టాదశ ప్రజ అనే 18 కుల సంఘాలను పేర్కొన్నది.
- ఓరుగల్లుపై తురుష్కులు 8 సార్లు దండెత్తారని తెలుపుతుంది.

**సిద్ధేశ్వర చరిత్ర**
- కాసె సర్వప్ప రచించాడు.
- కాకతీయుల జన్మస్థలం కందారపురం అని తెలుపుతుంది. తొలి కాకతీయులు జైన మతంతో సంబంధం ఉన్నట్లు పేర్కొంది.

**పల్నాటి వీరచరిత్ర**
- శ్రీనాథుడు పల్నాటి యుద్ధాన్ని కథావస్తువుగా తీసుకొని రచించాడు.
- ఇది రుద్రదేవుడి పాలనా కాలంలో ఆంధ్రప్రాంతంలో నెలకొని ఉన్న రాజకీయ, సామాజిక, పరిస్థితులను తెలియజేస్తుంది.

**వెలుగోటి వారి వంశావళి**
- రేచర్ల వెలమల చరిత్రను తెలుపుతుంది.
- రుద్రమదేవి కాలంలో జరిగిన తిరుగుబాటును అణచిన రేచర్ల ప్రసాదిత్యుడు కాకతీయ రాజ్య స్థాపనాచార్య, రాయ పితామహాంక అనే బిరుదులు పొందినట్లు తెలుపుతుంది.

**ఫతూహ్ ఉస్–కర్మాయిని**
- అమీర్‌ఖుస్రూ రచించిన ఈ గ్రంథం ప్రతాపరుద్రుడు 1309లో మాలిక్‌కపూర్ చేతిలో ఓడిపోయి, సంధి చేసుకొని ప్రతి సంవత్సరం ఢిల్లీకి కప్పం చెల్లించడానికి అంగీకరించినట్లు తెలియజేస్తుంది.

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### న్యూఢిల్లీ వ్యాప్కోస్‌లో..

వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ, సర్వీసెస్ లిమిటెడ్ న్యూఢిల్లీ కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టుల వివరాలు:** టీం లీడర్ 3, ప్రాజెక్టు ఇంజినీర్ 12, సైట్ సూపర్‌వైజర్ 57
- **మొత్తం ఖాళీలు:** 72
- **అర్హతలు:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మార్చి 27
- **వెబ్‌సైట్:** sna@wapcos.co.in

### ఎన్‌సీఎల్‌లో...

ప్రభుత్వ రంగ సంస్థకు చెందిన నేషనల్ కోల్ ఇండియా లిమిటెడ్ కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 34
- **విభాగాలు:** సర్జన్, జనరల్ ఫిజీషియన్, అనస్థిటిస్ట్, పీడియాట్రిషియన్, సైకియాట్రిస్ట్, రేడియాలజిస్ట్ తదితరాలు..
- **అర్హతలు:** జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ అండ్ పల్మనరీ మెడిసిన్, ఎంబీబీఎస్, పీజీ, బీడీఎస్ ఉత్తీర్ణత
- **వయో పరిమితి:** పోస్టును అనుసరించి జనవరి 31, 2024 వరకు 35–42 ఏళ్లు మించరాదు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 11
- **వెబ్‌సైట్:** https://www.coalindia.in


### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. జనరల్ స్టడీస్, సోషియాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# స్వయంగా మట్టి మార్పిడి విధానాన్ని అనుసరించే నేలలు?

డీఎస్సీ ప్రత్యేకం
సోషల్ స్టడీస్



1. 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా పేర్కొన్న చరిత్రకారుడు ఎవరు?
   1. ఎరిక్ హబ్స్బామ్
   2. డి.డి. కోశాంబి
   3. రోమిలా థాపర్
   4. ఈ హెచ్ కార్
2. కింది వాటిలో సరికానిది ఏది?
   1. రష్యా విప్లవం – 1917
   2. ఆర్థిక మాంద్యం – 1930
   3. రెండో ప్రపంచ యుద్ధం ముగింపు –1945
   4. యూఎస్ఎస్ఆర్ ఏర్పాటు–1922
3. కింది వాటిలో సరికానిది ఏది?
   1. భూ కేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది టాలమీ
   2. సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించి కోపర్నికస్
   3. సూర్యుడి చుట్టూ భూమి గంటకు 1,07,200 కిలోమీటర్ల వేగంతో తిరుగుతుంది
   4. పైవన్నీ సరైనవే
4. కింది వాటిలో సరికానిది ఏది?
   1. ఖండ చలన సిద్ధాంతాన్ని ఆల్ఫ్రెడ్ వెజినర్ ప్రతిపాదించాడు
   2. ఇతను రష్యా దేశానికి చెందినవాడు
   3. 'పాంజియా' అనే పదానికి గ్రీకు భాషలో అర్థం మొత్తం భూమి
   4. పాంజియా ఒక ఊహాత్మకమైన ఖండం
5. కుంచికల్ జలపాతం ఏ నదిపై కలదు?
   1. శరావతి నది 2. వారాహి నది
   3. సింధూ నది 4. పెన్నా నది
6. ఏంజెల్ జలపాతం ఏ నదిపై కలదు?
   1. చురున్ నది 2. టుగేలా నది
   3. వారాహి నది 4. సింధూ నది
7. ప్యూజియామా అగ్నిపర్వతం ఏ దేశంలో కలదు?
   1. సిసిలీ 2. ఇటలీ
   3. భారతదేశం 4. జపాన్
8. కిలిమంజారో అగ్నిపర్వతం ఏ దేశంలో ఉంది?
   1. టాంజానియా 2. ఈక్వెడార్
   3. ఫిలిప్పీన్స్ 4. ఇటలీ
9. స్ట్రాంబోలి అగ్నిపర్వతం ఏ దేశంలో ఉంది?
   1. ఇటలీ 2. వెస్టిండీస్
   3. సిసిలీ 4. జపాన్
10. మధ్యధరా సముద్రపు దీప స్తంభంగా పిలిచే అగ్నిపర్వతం?
    1. బారెన్ 2. కిలిమంజారో
    3. మౌంట్ పీలే 4. స్ట్రాంబోలి
11. ప్రపంచంలో అతి ఎత్తయిన జలపాతం ఏంజెల్ జలపాతం ఎత్తు ఎన్ని మీటర్లు?
    1. 979 మీ 2. 989 మీ
    3. 991 మీ 4. 976 మీ
12. రుతువులకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
    1. వసంత రుతువు మార్చి నుంచి మే వరకు
    2. గ్రీష్మ రుతువు మే నుంచి జూలై వరకు
    3. వర్ష రుతువు జూలై నుంచి అక్టోబర్ వరకు
    4. హేమంత రుతువు నవంబర్ నుంచి జనవరి వరకు
13. కర్కటరేఖపై సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు?
    1. జూలై 21 2. జూన్ 21
    3. మార్చి 21 4. ఆగస్టు 21
14. మకర రేఖపై సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు?
    1. మార్చి 21 2. జూన్ 21
    3. డిసెంబర్ 22 4. సెప్టెంబర్ 23
15. ప్రపంచంలో అతిపెద్ద అగాధ దరి గ్రాండ్ కాన్యన్ ఏ నదిపై ఉంది?
    1. కొలరాడో నది 2. సింధూ నది
    3. టుగేలా నది 4. చురున్ నది
16. భూమధ్యరేఖకు ఉత్తరాన ఉన్న ఖండాలు ఏవి?
    1. ఉత్తర అమెరికా, ఐరోపా
    2. ఆస్ట్రేలియా, అంటార్కిటికా
    3. దక్షిణ అమెరికా, ఆఫ్రికా
    4. పైవన్నీ సరైనవే
17. కింది వాటిలో భూమధ్యరేఖకు పూర్తిగా దక్షిణాన ఉన్న ఖండం ఏది?
    1. ఆఫ్రికా 2. ఆసియా
    3. ఆస్ట్రేలియా 4. దక్షిణ అమెరికా
18. అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం?
    1. జపాన్ 2. నార్వే
    3. ఇంగ్లండ్ 4. ఇటలీ
19. భూమధ్యరేఖకు ఉత్తర, దక్షిణాలుగా విస్తరించిన ఖండాలు?
    1. ఉత్తర అమెరికా, ఐరోపా
    2. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా
    3. ఆస్ట్రేలియా, ఆఫ్రికా
    4. ఆఫ్రికా, ఆసియా, ఐరోపా
20. భూమధ్యరేఖకు ఇరువైపులా విస్తరించిన ఖండం?
    1. ఆఫ్రికా 2. ఆస్ట్రేలియా
    3. ఉత్తర అమెరికా 4. అంటార్కిటికా
21. కింది వాటిలో సరికానిది ఏది?
    1. రేఖాంశాన్ని ఆంగ్లంలో లాంగిట్యూడ్ అని అంటారు
    2. రేఖాంశాల మొత్తం సంఖ్య 360
    3. తూర్పు రేఖాంశాల మొత్తం సంఖ్య 180
    4. పశ్చిమ రేఖాంశాల సంఖ్య మొత్తం 360
22. మానవ చరిత్ర అంతా పసుపుపచ్చ వృత్తంలోని చిన్న చుక్కలో జరిగిందని పేర్కొన్న శాస్త్రవేత్త ఎవరు?
    1. గెలీలియో 2. టాలమీ
    3. కార్ల్ సగాన్ 4. కోపర్నికస్
23. బుడాపెస్ట్ నగరం ఏ నది ఒడ్డున కలదు?
    1. రైన్ నది 2. డాన్ నది
    3. పో నది 4. డాన్యూబ్ నది
24. కాస్పియన్ సముద్రం, నల్ల సముద్రానికి మధ్యలో ఉన్న పర్వతాలు?
    1. యూరల్ పర్వతాలు
    2. కాకసస్ పర్వతాలు
    3. పైరానిస్ పర్వతాలు
    4. ఎపినైస్ పర్వతాలు
25. నైలు నది ఏ సముద్రంలో కలుస్తుంది?
    1. మధ్యధరా సముద్రం
    2. ఎర్ర సముద్రం
    3. నల్ల సముద్రం
    4. ఉత్తర సముద్రం
26. భూమధ్యరేఖ, కర్కట రేఖ, మకర రేఖ ఏ ఖండం మీదుగా పోతున్నాయి?
    1. ఆసియా 2. ఆఫ్రికా
    3. ఆస్ట్రేలియా 4. యూరప్
27. ఈజిప్టులో ప్రాచీన నాగరికత విలసిల్లడానికి కారణమైన నది?
    1. కాంగో నది 2. వోల్గా నది
    3. జాంబేజీ నది 4. నైలు నది
28. కింది వాటిలో భూమధ్య రేఖ పయనించని ఖండం?
    1. అంటార్కిటికా 2. ఆఫ్రికా
    3. దక్షిణ అమెరికా 4. ఆసియా
29. మానవ సంతతి మొదటగా ఆవిర్భవించిన ఖండం?
    1. ఆసియా 2. ఆఫ్రికా
    3. ఆస్ట్రేలియా 4. ఐరోపా
30. కింది వాటిలో సరైనది ఏది?
    1. నైలు నది మధ్యధరా సముద్రంలో కలుస్తుంది
    2. కాంగో నది ఆఫ్రికాలో అతిపెద్ద నది
    3. నైజర్ నది అట్లాంటిక్ మహా సముద్రంలో కలుస్తుంది
    4. పైవన్నీ సరైనవే
31. ఎస్కిమో అంటే అర్థం?
    1. మంచు బూట్ల వ్యక్తి
    2. చాలా చలిగా ఉండే ప్రాంతం
    3. మంచు కొండలు
    4. 1, 3
32. 'ముక్ లుక్ 'లు అంటే అర్థం?
    1. ఎస్కిమోలు వాడే కోట్లు
    2. ఎస్కిమోలు వాడే బూట్లు
    3. ఎస్కిమోలు వాడే టోపీలు
    4. ఎస్కిమోలు వాడే పర్కాలు
33. భారతదేశాన్ని ఇంచుమించు రెండు సమ భాగాలుగా చేస్తున్న రేఖ?
    1. మకర రేఖ 2. కర్కట రేఖ
    3. ఆర్కిటిక్ వలయం
    4. భూమధ్యరేఖ
34. టిబెట్‌లో సాంగ్ పో గా పిలుస్తున్న నది?
    1. అలకనంద 2. గంగ
    3. బ్రహ్మపుత్ర 4. భగీరథ
35. పిచోలా సరస్సును నిర్మించినది ఎవరు?
    1. బంజారాలు, మహారాజా ఉదయ్‌సింగ్
    2. బంజారాలు, మహారాజా రంజిత్‌సింగ్
    3. పటేలియాలు, మహారాజా రంజిత్‌సింగ్
    4. పటేలియాలు, మహారాజా ఉదయ్‌సింగ్
36. గోండు గిరిజనులు తలపై నెమలి పింఛాలను అలంకరించుకొని చేసే సంప్రదాయ నృత్యం?
    1. కథాకళి 2. కూచిపూడి
    3. పేరిణీ 4. గుస్సాడీ
37. కింది వాటిలో సరికానిది ఏది?
    1. సాత్‌మల కొండలు– ఆదిలాబాద్, నిర్మల్
    2. అనంతగిరి కొండలు– వికారాబాద్
    3. రాఖీ కొండలు– జగిత్యాల
    4. కందికల్ కొండలు– నల్లగొండ
38. సాల్వ పంట అంటే?
    1. శీతాకాలపు పంట
    2. జూన్, జూలైలో వేసే పంట
    3. వ్యాపారం కోసం వేసే పంట
    4. జీవనాధారం కోసం వేసే పంట
39. కింది వాతావరణ పొరలను తెలిపే జతలో సరికానిది?
    1. ట్రోపో ఆవరణం– అన్నిటి కంటే కింద ఉండే పొర
    2. ఐనో ఆవరణం– ఉల్కలు కాలిపోతాయి
    3. స్ట్రాటో ఆవరణం– ఓజోన్ పొర ఉంది
    4. థర్మో ఆవరణం– అన్నింటి కంటే పైన ఉండే పొర
40. హ్యూమస్ అంటే అర్థం?
    1. వృక్ష సంబంధిత కుళ్లిన పదార్థాలతో ఏర్పడినవి
    2. త్రిభుజాకారంలో ఉండటం
    3. మానవ సంబంధమైనవి
    4. జంతు సంబధిత కుళ్లిన పదార్థాలతో ఏర్పడినవి
41. స్వయంగా మట్టి మార్పిడి విధానాన్ని అనుసరించే నేలలు?
    1. ఎర్ర నేలలు
    2. నల్ల రేగడి నేలలు
    3. ఇసుక నేలలు
    4. ఒండ్రు నేలలు
42. సెల్ఫ్ ప్లవింగ్ అంటే అర్థం?
    1. స్వయంగా మట్టి మార్పిడి
    2. భూమి ఉపరితలంపై ఏర్పడే పగుళ్లు
    3. జిగురుగా ఉండటం
    4. ఒండలి నేలలు
43. 'కోయ' అంటే అర్థం?
    1. కొండల్లో ఉంటున్న మంచి మనిషి
    2. మైదానంలో ఉంటున్న మనిషి
    3. లోయలో నివసిస్తున్న మనిషి
    4. పీఠభూమిలో నివసిస్తున్న మనిషి
44. కింద ఇచ్చిన ఎడారుల్లో ప్రపంచంలోని అతిపెద్ద ఉష్ణ మండల ఎడారిని గుర్తించండి?
    1. థార్ ఎడారి
    2. సహారా ఎడారి
    3. కలహారి ఎడారి
    4. పైవన్నీ సరైనవే
45. కింద ఇచ్చిన సరస్సుల్లో ఆఫ్రికా ఖండంలోనే అతిపెద్ద సరస్సును గుర్తించండి?
    1. న్యాసా సరస్సు
    2. టాంగ్యానికా సరస్సు
    3. సుపీరియర్ సరస్సు
    4. విక్టోరియా సరస్సు
46. స్కేలు పటంలో ఉన్న రెండు బిందువుల మధ్య దూరానికి భూమిపై గల వాస్తవ దూరానికి మధ్య గల నిష్పత్తిని ఏమని పిలుస్తారు?
    1. స్కేలు నిష్పత్తి
    2. పటం స్కేలు
    3. ప్రమాణ స్కేలు
    4. నిర్ణయించబడిన స్కేలు
47. చిత్తు పటంలో ప్రధాన లోపం?
    1. ఆకారం స్పష్టంగా ఉండదు
    2. వాస్తవ దూరం తెలియదు
    3. ప్రయాణ మార్గం తెలుసుకోవచ్చు
    4. ప్రదేశాలను గుర్తించలేం
48. కోహిమా నుంచి జైపూర్ వెళ్లటానికి ప్రయాణించవలసిన దిక్కు?
    1. తూర్పు 2. పడమర
    3. ఉత్తరం 4. దక్షిణం
49. కాంటూరు రేఖలు తెలియజేసే అంశం?
    1. సమాన వర్షపాతం
    2. సమాన ఉష్ణోగ్రతలు
    3. సమాన ఎత్తు
    4. సమాన భూకంపాలు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-1 | 2-2 | 3-4 | 4-2 |
| 5-2 | 6-1 | 7-4 | 8-1 |
| 9-3 | 10-4 | 11-1 | 12-3 |
| 13-2 | 14-3 | 15-1 | 16-1 |
| 17-3 | 18-2 | 19-2 | 20-1 |
| 21-4 | 22-3 | 23-4 | 24. 2 |
| 25-1 | 26-2 | 27-4 | 28-1 |
| 29-2 | 30-4 | 31-1 | 32-2 |
| 33-2 | 34-3 | 35-1 | 36-4 |
| 37-4 | 38-2 | 39-4 | 40-1 |
| 41-2 | 42-1 | 43-1 | 44-2 |
| 45-4 | 46. 2 | 47. 2 | 48. 2 |
| 49. 3 | | | |

నరేష్ జాటోత్
లెక్చరర్
సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల
నల్లగొండ
8247887267

